MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

# క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

ఆదివారం 17 -8-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## మొరంచపల్లి వాగు ఉధృతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



8లో



## మేడిగడ్డ బ్యారేజ్ కి వరద ఉధృతి

- పూర్తిస్థాయిలో గేట్లు ఎత్తివేత, మూడు లక్షల క్యూసెక్కులకు పైగా వరద నీరు దిగువకు
- పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచన

2లో

### మహిళ సంఘాల బలోపేతానికే

# వడ్డీలేని రుణాలు..

### ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి కట్టుబడి ఉంది..

- చించల్ పేట్ గ్రామంలో రూ.1.45 కోట్ల పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రులు సీతక్క,అడ్లూరి లక్ష్మణ్
- డ్వాక్రా మహిళలకు రూ. 4 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కును మంత్రులు పంపిణీ.
- మహిళ సంఘాలకు రూ.26 వేల కోట్ల వడ్డీనేని రుణాలు అందించాం..
- రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



2లో

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** మహిళలకు ఆర్థిక స్వావలంబన చేకూర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి,మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క స్పష్టం అన్నారు.శనివారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం చించల్ పేట్ గ్రామంలో రూ. 1.45 కోట్లతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం,ఎస్సీ,బిసి,కమ్యూనిటీ హాల్, ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం,పశు వైద్య ఉపకేంద్రం,అంగన్ వాడీ,డ్వాక్రా మహిళా భవనాల

# మహిళ సంఘాల బలోపేతానికే వడ్డీలేని రుణాలు..



ప్రారంభోత్సవానికి ఐటీ పంచాయతీరాజ్,( గామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,మహిళా, శు సంక్షేమం శాఖ మంత్రి దనసరి సీతక్క హాజరైయ్యారు.ముందుగా మహిళలు మంత్రి సీతక్కకు బోనాలు, బతుకమ్మలతో స్వాగతం పలికారు. ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ,దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్,ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి రాష్ట్ర ఐటీ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,మహిళా,శిశు సంక్షేమం శాఖ మంత్రి దనసరి సీతక్క ప్రారంభించారు.అదేవిధంగా గ్రామంలోని మహనీయుల విగ్రహాలకు భారీ గజమాల వేసి అనంతరం ఏర్పాటు చేసిన సభా వేదికలో వారు మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల సాధికారత కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చిందని చెప్పారు.ఇందిరమ్మ కలను సాకారం చేసే దిశగా మహిళా సంఘాలను అన్ని విధాలుగా బలోపేతం చేస్తోందని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల కోట్ల రూపాయల బ్యాంకు లింకేజ్ రుణాలు మహిళా సంఘాలకు అందించబడినట్లు వెల్లడించారు.మహిళా సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయలు, సహజ మరణం జరిగితే 2 లక్షల రూపాయల వరకు బీమా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు.60 ఏళ్లు నిండినవారిని కూడా మహిళా సంఘాల్లో చేర్చాలని,15 ఏళ్లు నిండిన ప్రతి యువతిని సంఘాల్లో భాగం చేసుకోవాలని సూచించారు.మహిళా సంఘాలు ఇప్పటివరకు 99 శాతం రుణాలను తిరిగి చెల్లించడంతో బ్యాంకులు స్వయంగా క్యూ కడుతున్న స్థాయికి చేరాయన్నారు.మహిళలు ప్రైవేట్ రంగాల్లోనూ,వ్యాపారాలలోనూ రాణించేలా ప్రోత్సహిస్తున్నామని అన్నారు.ముఖ్యంగా "ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్" వంటి కార్యకలాపాలు మహిళలకు నెలకు అదనపు ఆదాయాన్ని అందిస్తున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.4 కోట్ల చెక్కును మంత్రి అందించారు. మహిళా సంఘాలకు లక్షల కోట్లు కేటాయించడంతో పాటు వడ్డీని మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ప్రతి ఒక్క మహిళ ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.200 యూనిట్ల వరకు విద్యుత్తును ఉచితంగా అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.ప్రతి పేదవాడు సన్న బియ్యంతో భోజనం చేయాలన్న సదుద్దేశంతో సన్న బియ్యాన్ని అందించడం జరుగుతుందని చెప్పారు.అదేవిధంగా రైతులను సన్న వడ్లు పండించేందుకు ప్రోత్సహిస్తూ క్వింటాల్ కు అదనంగా 500 రూపాయల బోనస్ ను కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రజల ఆరోగ్య దృష్ట్యా ఆరోగ్యశ్రీ కింద వైద్యానికి 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచడం జరిగిందని పేర్కొన్నారు.



**లఅభివృద్ధికి తమ వంతు కృషి చేస్తా..**

**ఎస్సీ ఎస్టీ మైనార్టీ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్..**

చించలపేట గ్రామంలో పెద్ద మొత్తంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని,పుట్టిన ఊరు రుణం తీర్చుకుంటున్న వ్యక్తి ఎమ్మెల్యే కాలే యాదయ్య అని ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ అన్నారు.శాఖ పరమైన ప్రజలకు సేవ చేసేందుకు నా వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఒక వైపు సంక్షేమం,మరో వైపు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారని వెల్లడించారు.ఎమ్మెల్యే కాలే యాదయ్య తమ శాఖపరంగా ప్రజలకు సేవ చేసే పనిని,అభివృద్ధి పనులను వెంటనే అమలు చేస్తామని హామీ ఇచ్చారు.ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు అందిపుచ్చుకోవాలన్నారు.ప్రభుత్వం ఇచ్చిన మాట కట్టుబడి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందని ఆయన అన్నారు. గ్రామాల కనీస అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వ నిధులను కేటాయించడం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,ఎస్పీ నారాయణ రెడ్డి,అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్,సుధీర్,ఆర్డిఓ వాసు చంద్ర, డిఆర్డిఎ శ్రీనివాస్,డిపిఓ జయసుధ,డిటిడబ్ల్యుఓ కమలాకర్ రెడ్డి,వ్యవసాయ శాఖ అధికారి రాజరత్నం,పశుసంవర్ధక శాఖ అధికారి సదానందం,డిడబ్ల్యుఓ కృష్ణ వేణి,పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి,ఇఇ ఉమేష్,గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి,ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రామ్ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్,ఎంపీఓ విజయ్ కుమార్,సూపర్ డేంట్ అజయ్ కుమార్,మండల వైద్యాధికారి రోహిత్,వ్యవసాయ అధికారి జ్యోతి,ఏపీఓ లక్ష్మి దేవి,ఏపీఎం దేవయ్య,పీఆర్ఏఈ ప్రణీత్,ఏఎంసీ వైస్ చైర్మన్ బాల్వంత్ రెడ్డి,చించల్ పేట్ మాజీ సర్పంచ్ కాలే శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ ఏక్బాల్ నాయకులు నాగిరెడ్డి,సురేందర్,దనర్సింహా రెడ్డి,రవీందర్ రెడ్డి,అనంత రాములు,అనంత్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,రవికాంత్,చంద్రకాంత్,మహిళ సంఘాల నాయకురాలు లు,తదితరులు పాల్గొన్నారు.



# మేడిగడ్డ బ్యారేజ్ కి వరద ఉధృతి

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో మేడిగడ్డ బ్యారేజీకి వరద ఉధ్ధృతి పెరిగింది. మేడిగడ్డ ఏడో బ్లాక్ దెబ్బతిన్నప్పటి నుంచి పూర్తిస్థాయిలో గేట్లు ఎత్తి ఉంచారు. 85 గేట్లు ఎత్తి ఉండడంతో 3,10,080 క్యూసెక్కుల వరద నీరు దిగువకు చేరుతుంది. వరద ఉదృతంగా ప్రవహించడంతో కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో జలకళ సంతరించుకుంది. దీంతో అధికారులు మేడిగడ్డ బ్యారేజీ పరిసర ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. వరదలు వచ్చే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. అధికారులు బ్యారేజీ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

# విద్యార్థినితో అసభ్యప్రవర్తన..

**హాస్టల్ యజమానిని చితకబాదిన బంధువులు**

**పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు**

మాదాపూర్, ఆగస్టు 16: నీట్ కోచింగ్ కోసం హాస్టల్‌కు వచ్చిన విద్యార్థినిపై హాస్టల్ యజమాని అసభ్యకరంగా ప్రవర్తించడంతో బంధువులు చితకబాదారు. ఈ సంఘటన శనివారం మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ కృష్ణ మోహన్ వివరాల ప్రకారం %ె% గత నెల 13న షేక్‌పేట్‌లో నివాసం ఉంటున్న ఓ మైనర్ విద్యార్థిని నీట్ కోచింగ్ కోసం మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీకి చెందిన ఎన్‌పీపీ ఎగ్జిక్యూటివ్ వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్‌లో ఉంటున్నది. అప్పటి నుంచి హాస్టల్ యజమాని సత్యప్రకాశ్.. ఆ విద్యార్థినితో అసభ్యకరంగా ప్రవర్తించడంతో ఆమె తీవ్ర మనస్తాపానికి గురైంది. గత 10 రోజుల క్రితం విద్యార్థిని తల్లి.. కూతురు వద్దకు రావడంతో కలతచెందినట్లు కనిపించింది. కుటుంబ సభ్యులు మాట్లాడగా%ె% హాస్టల్ యజమాని సత్యప్రకాశ్..తనతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని చెప్పింది. దీంతో విద్యార్థిని తల్లిదండ్రులు, బంధువులు వచ్చి హాస్టల్‌పై దాడిచేసి సత్య ప్రకాశ్‌ను చితకబాదారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. పోలీసులు పోక్సో కేసు కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# మాజీ ప్రధానమంత్రిఅటల్ బిహారీ వాజపాయ్ వర్ధంతి

**ఆమనగల్లు క్రైమ్ మిర్రర్:** మున్సిపాలిటీ బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో అల్లేటి నారాయణ గార్డెన్ లో అటల్ బిహారీ వాజపాయ్ చిత్ర పటానికి పూలమాల వేసినివాళులుఅర్పించటం జరిగింది.అటల్ బిహారి వాజ్ పాయ్ దేశం అధివృద్ధికోసం అహర్నిశలు కృషి చేశారని అన్నారు.వారు ప్రధానిగా ఉన్నప్పుడు దేశంలో పేదవారి అధివృద్ధి కోసం ఏన్నోసంక్షేమకార్యక్రమాలు చేపట్టారనిదేశ భద్రత విషయంలో ఎన్నడూ రాజీ పడలేదని ఫోక్రాన్ లోఅణు పరీక్షలు నిర్వహించిదేశాన్ని బలోపేతం చేసారని అన్నారు ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దండుశీనుజిల్లా ప్రధాన కార్యదర్శి గోరటినరసింహ జిల్లాఉపాధ్యక్షుడుబోడ నరసింహ జిల్లా కార్యదర్శి రాంభూపాల్ రెడ్డి రాష్ట్రకౌన్సిల్ దుర్గాప్రసాద్ జిల్లా కౌన్సిల్ నెంబర్ చెక్కలలక్ష్మణ్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్ మాజీ జిల్లా కార్యవర్గ సభ్యుడు శేఖర్ రెడ్డి బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గాన్నోజు విష్ణు చారిమున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డిమాజీ కౌన్సిలర్స్ భైకని శ్రీశైలంయాదవ్ కృష్ణ యాదవ్ మాజీ వార్డ్ నెంబర్ జంతుకజానయ్య,పార్లమెంటు బీజేవైఎం కో కన్వీనర్



రవి రాథోడ్ అసెంబ్లీ బీజేవైఎం కన్వీనర్ పద్మ అనిల్,అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్ ప్రవీణ్ రెడ్డి, రేవెల్లి కృష్ణబాలు నాయక్ నరేందర్ రాథోడ్అశోక్ యాదవ్ఆర్ఎంనరసింహ చెక్కలసాయిభరత్ తల్లోజు శ్రీనివాస్ గోరటి భరత్ లండన్ మల్లేష్ మరియు బీజేపీనాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్ గోపాల్ రెడ్డి కాంట్రాక్టుల కోసం రాజకీయాల్లో లేరు

- ప్రభాకర్ రెడ్డి మాత్రం పదవిలో ఉన్నప్పుడల్లా కాంట్రాక్టులే ప్రథమ ప్రాధాన్యం.
- మునుగోడు నియోజకవర్గంలో బీసీలను ఎదగనివ్వకుండా అడ్డుకున్న నేత- ప్రభాకర్ రెడ్డి
- టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి- నారబోయిన రవి ముదిరాజ్

**సంస్థాన్ నారాయణపూరం, ఆగష్టు 16(క్రైమ్ మిర్రర్):** మునుగోడు ప్రజలకు నిజం తెలుసు%ొ%ప్రభాకర్ రెడ్డి పదవిలో ఉన్నప్పుడు అభివృద్ధి చేశానని గొప్పలు చెప్పుకుంటున్నారు కానీ వాస్తవానికి ఆయన పాలనలో మునుగోడు వెనకబడిపోయింది. నిధుల వాడకంలో పారదర్శకత లేకపోవడం, అనేక ప్రాజెక్టులు మధ్యలోనే ఆగిపోవడం మునుగోడు ప్రజలు చూశారు.



### ప్రజల తీర్పే అసలు బరిస్టార్

రాజ్ గోపాల్ రెడ్డి ని గెలిపించడం అనేది మునుగోడు ప్రజలే ఇచ్చిన స్పష్టమైన తీర్పు. పార్టీలు మారినా ఆయన నిజమైన శ్రద్ధ మునుగోడు అభివృద్ధిపైనే ఉంది.

### కాంట్రాక్టులు కాదు - అభివృద్ధే లక్ష్యం

రాజ్ గోపాల్ రెడ్డి కాంట్రాక్టుల కోసం రాజకీయాల్లో లేరు. ఆయన వ్యక్తిగత స్థితి వల్ల కాంట్రాక్టుల కోసం అల్లాడాల్సిన అవసరం లేదు. కానీ ప్రభాకర్ రెడ్డి మాత్రం పదవిలో ఉన్నప్పుడల్లా కాంట్రాక్టులే ప్రథమ ప్రాధాన్యం.

### మంత్రి పదవి - నియోజకవర్గానికి లాభం

మంత్రి పదవి వస్తే అదనపు నిధులు, అవకాశాలు వస్తాయి. మునుగోడు ప్రజల ప్రయోజనాల కోసమే రాజ్ గోపాల్ రెడ్డి మంత్రి పదవిని కోరుకుంటున్నారు.

### కపట ప్రేమ ఆరోపణలకు సమాధానం

ప్రజల ప్రేమను గెలుచుకున్న వాడే ఎన్నిసార్లునా గెలుస్తాడు. ఎన్నికల ఫలితాలే దానికి సాక్ష్యం. "కపట ప్రేమ" అనే ఆరోపణలు నిజానికి ప్రభాకర్ రెడ్డి కే సరిపోతాయి.

### మొత్తం మీద

మునుగోడు ప్రజలు ఎవరి మాటలు నమ్మాలో, ఎవరి పనులు చూసి తీర్పు ఇవ్వాలో బాగా తెలుసు. రాజ్ గోపాల్ రెడ్డి పేరు వినగానే %–% అభివృద్ధి, నిధులు, పారదర్శకత గుర్తుకొస్తాయి. ప్రభాకర్ రెడ్డి పేరు వినగానే – డ్రామా, విమర్శలు, కమిషన్ లు, భూ ఆక్రమణలు గుర్తుకొస్తాయి. మునుగోడుకు అసలైన గుర్తింపు రావడానికి కారణం రాజ్ గోపాల్ రెడ్డి రాజీనామా చేసి తెచ్చిన ఉపఎన్నికలు. కానీ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి స్వలాభం కోసం మాత్రమే పనిచేసిన వ్యక్తి. అంతేకాదు, బీసీలను మునుగోడు నియోజకవర్గంలో ఎదగనివ్వకుండా అడ్డుకున్న నేతగా ఆయన గుర్తింపు.


# సంస్థాన్ లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు.

**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 16(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు గ్రామంలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం చిన్నారి కృష్ణులచే ఉట్లు కొట్టే కార్యక్రమం సంఘం అధ్యక్షులు ప్రారంభించారు. మండల కేంద్రంలో శ్రీ గౌరెల కాపరుల సహకార సంఘం అధ్యక్షుడు బచ్చనగోని గాలయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉట్ల కార్యక్రమానికి స్థానిక ఎస్సై జగన్ హాజరై ప్రారంభించారు. అనంతరం స్వామివారిని గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు ఉబ్బు బాలరాజు యాదవ్, సోమనబోయిన ఐలయ్య యాదవ్, కడారి మల్లేష్ యాదవ్, ఎడ్ల సత్తయ్య యాదవ్, జక్కలి వెంకటేష్ యాదవ్, గవ్వల జంగయ్య యాదవ్, సభ్యులు ఉబ్బు రాములు, అందె యాదయ్య యాదవ్, సద్దుల సోమయ్య, సోమనబోయిన కృష్ణ



కుమార్ యాదవ్, చందు యాదవ్, లింగుస్వామి యాదవ్, బైకని నరేందర్ యాదవ్, బద్దుల మురళీ యాదవ్ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలకు కృతజ్ఞతలు తెలిపిన కుంభం శ్రీనివాస్ రెడ్డి



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ఆరు నెలలలు పదవి కాలం పొడిగించడంతో శనివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను హైదరాబాద్ లో మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.. ఈ సందర్భంగా కుంభం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆరు నెలల కాలంలో రైతులకు మరిన్ని సేవలు అందించి ప్రభుత్వానికి మంచి గౌరవం దక్కేలా వ్యవహరిస్తున్నారు.. తమ బ్యాంకు అభివృద్ధికి ప్రభుత్వపరంగా సహకారాలు అందించాలని మంత్రిని కోరారు.

# ప్రభుత్వంపై జర్నలిస్టులు విమర్శలు చేస్తే క్రిమినల్ కేసులు పెట్టొద్దు

- ప్రజాస్వామ్య దేశంలో అభిప్రాయాలు వ్యక్తపరిచే స్వేచ్ఛను గౌరవించాలి : సుప్రీంకోర్టు
- బావ ప్రకటన స్వేచ్ఛకు విఘాతం కలగనంతవరకు పత్రికా స్వేచ్ఛ నిరంతరంగా కొనసాగుతుంది

**క్రైమ్ మిర్రర్, న్యూఢిల్లీ (సుప్రీంకోర్టు):** ప్రభుత్వంపై జర్నలిస్టులు చేసే విమర్శలపై సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ వార్తలు రాస్తే.. జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టటం సరికాదని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. ప్రజాస్వామ్య దేశాల్లో అభిప్రాయాలు వ్యక్తపరిచే స్వేచ్ఛను గౌరవిస్తారని.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) (ఎ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయని సుప్రీంకోర్టు పేర్కొంది. జర్నలిస్టులు రాసే కథనాలను ప్రభుత్వంపై విమర్శలుగా భావించి.. సదరు జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టకూడదని న్యాయస్థానం సూచించింది. అలా చేస్తే అది భావప్రకటన స్వేచ్ఛకు విఘాతం కలిగించినట్లే అవుతుందని ధర్మాసనం అభిప్రాయపడింది. కుల వివరాలకు సంబంధించి ఓ వార్తా కథనాన్ని ప్రచురించినందుకు జర్నలిస్ట్ అభిషేఖ్ పై ఎఫ్ఐఆర్‌ను నమోదు చేశారు. ఈ ఎఫ్ఐఆర్‌ను సవాల్ చేస్తూ.. ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించారు ఈ సందర్భంగా ప్రభుత్వంపై విమర్శనాత్మక కథనాలు రాసినంత మాత్రన జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టడం సరికాదని భారత సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది.



## కండర క్షీణిత బాధితులకు 15000 పెన్షన్ మంజూరు చేయాలి

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కు వినతిపత్రం అందజేసిన కత్తుల బాలు



సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు16(క్రైమ్ మిర్రర్): కండర క్షీణిత బాధితులకు 15000 రూపాయలకు పెన్షన్, ఒక సంరక్షకుడిని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కు టిఎండిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు కత్తుల బాలకృష్ణ వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2700 మంది కండర క్షీణిత వ్యాధిగ్రస్తులు ఉన్నారని తెలియజేశారు.వారి పని వాళ్ళు చేసుకోలేక ఇతరుల మీద ఆధారపడి జీవించే జీవనశైలి అని కన్నోలేకే సేవ చేసేది పోయి కన్నోలేతోనే సేవ చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్ర వైకల్యం కలిగిన దివ్యాంగులకు పక్క రాష్ట్రంలో ఇస్తున్నట్లుగా మన రాష్ట్రంలో కూడా పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సీఎం దృష్టికి తీసుకెళ్లాలని మా వ్యాధిగ్రస్తుల విషయాన్ని శాసనమండలిలో వినిపించి న్యాయం చేయాలని కోరారు.

## కృష్ణతత్వం మానవుని మనసులో ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తుంది

టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్

కూకట్ పల్లి, ఆగస్ట్ 16 (క్రైమ్ మిర్రర్) : కృష్ణ తత్వం మానవుని మనసులు ఆత్మహత్యన్ని పెంపొందింపజేస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ అన్నారు.శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్, ఇందిరానగర్ (ఐడిపిఎల్ గుడిసెలు) శ్రీ నంద గోకుల యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకు టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, మేకల సుదర్శన్, శివ చౌదరి, వలకొండ ప్రభాకర్ రావు, గెంటె నరసింహ, గజ్జెల శివ, వాసు చౌదరి పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు అకర్షితులై కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించిన కొలన్ హనుమంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 16 (క్రైమ్ మిర్రర్) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్, (జిన్నారం)వాసులు సాల్మన్ రాజ్ ఆధ్వర్యంలో 200 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ఆదేవిధంగా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమ లు చేస్తూ వస్తుందని, తెలిపారు. ప్రతి తెల్ల కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డుల పంపిణీ, ఏ ప్రభుత్వం చేయని పనిని ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. కాలనీ సంక్షేమ అభివృద్ధి లో తాను ఎల్లప్పుడు ముందు ఉంటానని తెలియచేసారు. అనంతరం 60 గజాలు, లక్ష్మీ నగర్ లో ప్లాట్ నెం.46 నుండి ప్లాట్ నెం. 584 వరకు, ఇందిరమ్మ కాలనీ లోని 81 బ్లాక్ నుండి 86 బ్లాక్ వరకు సీసీ రోడ్స్ పూర్తిగా పాడువటంతో తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి మున్సిపల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి మంజూరు చేయించి శంకుస్థాపన చేశారు. 84 - బ్లాక్ నుండి 86 బ్లాక్ వరకు వాసులు నీటి సమస్యతో తీవ్ర ఇబ్బంది ఉందని గత నెల కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వెంటనే స్పందించి సదురు అధికారులతో మాట్లాడి మున్సిపాలిటీ ఫండ్స్ ద్వారా బోర్ వెల్స్ ను మంజూరు చేయించి బోర్ వెల్స్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి రెడ్డి బాల్ రెడ్డి, సంజీవ రెడ్డి, రఫియ బేగమ్, ఎస్సీ సెల్ కన్వీనర్ సల్మాన్ రాజ్, వెంకటేష్, రాజు, బాలరాజు, శ్రీనివాసు, షరీఫ్, నరసింహులు, సుధీర్, గోపాల్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మేయర్ కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ 132వ జయంతి వేడుకలు

సామాజిక రాజకీయ ఉద్యమాలకు నాంది పలికిన కృష్ణస్వామి జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం

అఖిల భారత ముదిరాజ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్



బాలానగర్, ఆగస్ట్ 16 (క్రైమ్ మిర్రర్) : కూకట్ పల్లి నియోజకవర్గ ముదిరాజ్ సంఘం అధ్వర్యంలో ముదిరాజ్ సంఘ వ్యవస్థాపకులు, మాజీ మేయర్ కీశే.స్వర్గీయ కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ 132వ జయంతి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ నేపధ్యంలో బాలానగర్ డివిజన్ పరిధిలో శనివారం బాలానగర్ శోభన బస్ స్టాప్ వద్ద అఖిల భారత ముదిరాజ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్ పాల్గొని కోర్వి కృష్ణస్వామి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సామాజిక రాజకీయ ఉద్యమాలకు నాంది పలికిన కృష్ణస్వామి జీవితం స్ఫూర్తిదాయకమని, ఆయన హైదరాబాద్ నగర తొలి మేయర్ గా 1957%-%1958 సంవత్సరానికి హైదరాబాద్ నగర మేయర్‌గా పనిచేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి కార్పొరేటర్ ఆగం పాండు, కూకట్ పల్లి నియోజకవర్గ ముదిరాజ్ సంఘం ఇంచార్జి అంబటి శ్రీనివాస్ ముదిరాజ్, పారిశ్రామికవేత్త మర్రి ప్రభాకర్, బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, బాలానగర్ ముదిరాజ్ సంఘం సభ్యులు బాలింగ్ రాము ముదిరాజ్, మహిళా అధ్యక్షురాలు కాలకుంట్ల స్వాతి, తులసి, పాలమూరు రాజు, ఈటెల సత్యనారయణ, ఇంద్రానగర్ బాలస్వామి, మల్లేష్, బంగారయ్య, పిట్ల రాజు, ముత్యాల మురళి, రవి, అశోక్, తిరుపతి ముదిరాజ్ మరియు ముదిరాజ్ మహా సభ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుంటా

కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదే శివ చౌదరి



కూకట్ పల్లి, ఆగస్ట్ 16 (క్రైమ్ మిర్రర్) : ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఎల్లప్పుడు ముందుండి తన వంతు కృషిగా పని చేస్తానని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాద శివ చౌదరి అన్నారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నాళాలు ఉప్పొంగి నీరు రోడ్డుపై ప్రవహిస్తుండడంతో రాకపోకలు సాగించే వారు ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా కెపిహెచ్బి డివిజన్ పరిధిలోని గోపాల్ నగర్, శిల్ప లేఅవుట్ ప్రజల ఇబ్బందులను గుర్తించి గుర్తించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాధ శివ చౌదరి తక్షణమే స్పందించి జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ అధికారులను సంప్రదించి సమస్య పరిష్కారం అయ్యేలాగా కృషి చేశారు. 10 నిమిషాల్లోనే సమస్యను పరిష్కరించిన జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ అధికారులు, సిబ్బందికి శివ చౌదరి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.



## ఆల్విన్ కాలనీ పాపమ్మ బస్తీలో ప్రవహిస్తున్న మురుగునీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్**

**కూకట్ పల్లి, ఆగస్ట్ 16 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ లో గల పంచమి కాలనీ హనుమాన్ నగర మధ్య లో డ్రైనేజీ పైపులైన్ పగిలి మురుగు నీరు అల్విన్ కాలనీ ప్రధాన రోడ్డు గుండా పాపమ్మ బస్తి లో ప్రవహిస్తున్న విషయాన్ని స్థానికుల పిర్యాదు మేరకు తెలుసుకొని శేర్లింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గాంధీ కి కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ వివరించారు. ఆయన ఆదేశాలతో స్థానిక నాయకులు జిల్లా గణేష్ సంబంధిత అధికారులు డిజిఎం నాగప్రియ, ఏఈ జాన్సీ కి సమస్య వివరించి తాత్కాలికంగా పరిష్కరించారు. ఈ సమస్యని త్వరితగతిన కొత్త పైపులైన్ వేసి పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని సంబంధిత అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పంచమి గణేష్, కేదార్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు

**భద్రాద్రి కొత్తగూడెం ఆగష్టు 16** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం, ఎర్రగుంట మండలం,జానకిపురం శ్రీకృష్ణ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకోదండ రామాలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు నాగాసీతారాములును, వల్లపు.యాకయ్య ను శాలువాతో సన్మానించి సత్కరించారు. కృష్ణాష్టమి సందర్భముగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణుడికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర యువజన సెక్రెటరీ వల్లపు.యాకయ్య యాదవ్,జిల్లా సెక్రటరీ కుక్కల.సాంబయ్య యాదవ్, పాల్వంచ టౌన్ సెక్రెటరీ మారుతి శ్రీనివాస్ యాదవ్,యాదవసంఘ నాయకులు అమడగానీ.జయ ప్రకాష్,బొబ్బల.వెంకట్ యాదవ్ జల్లారపు.సాయిచందు, చంటి,మరియు కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# ద్వాపర యుగంలో జన్మించిన శ్రీకృష్ణుని మహోన్నత వ్యక్తిత్వం, జీవన విధానం నేటి కలియుగంలోను మనకు గొప్ప ప్రేరణిస్తాయి

**శ్రీకృష్ణుడు ప్రవచించిన గీత కేవలం ఆధ్యాత్మిక బోధనాలకే పరిమితం కాదు, అదొక విజ్ఞాన భాండాగారం**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

**కూకట్ పల్లి, ఆగస్ట్ 16 (క్రైమ్ మిర్రర్) :** కృష్ణాష్టమి పురస్కరించుకొని బాలానగర్ డివిజన్ ఇంద్రానగర్ లో శ్రీ నంద గోకుల యాదవ సంఘం ఆహ్వానం మేరకు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. పిల్లలు గోపికలు, కృష్ణుని వేషధారణలో ఆటపాటలతో సందడి చేసారు. సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఎన్ని అవాంతరాలు వచ్చినా, కష్టసుఖాలను సమాభావంతో స్వీకరిస్తూ, అమూల్యమైన ఈ జీవితాన్ని పండుగగా మలుచుకోవాలనే సందేశాన్ని శ్రీకృష్ణ పరమాత్ముని జీవితం మనకు అందిస్తుందని అన్నారు. కృష్ణతత్వం మానవుని మనసులో ఆత్మస్థైర్యం పెంపొందిస్తుందని ప్రేమ, త్యాగం, ధైర్యం, సహనం మానవజీవితంలో అంతర్భాగమై ఉన్నాయన్నారు. ఆదర్శపుత్రుడు, సోదరుడు, మిత్రుడు, సంబంధ బాంధవ్యాలతో సంబంధం లేకుండా ఎల్లపుడూ ధర్మానికి అండగా నిలిచే ఆదర్శ సారధిగా భగవాన్ శ్రీ కృష్ణుడు జీవిత మార్గం ఆచరణీయం. శ్రీ కృష్ణుడు బోధించిన భగవద్గీత మానవాళికి మార్గదర్శకమని, కృష్ణాష్టమి పర్వదినం ప్రజల జీవితంలో ఆనందం, శాంతి నింపాలని శ్రీకృష్ణ



భగవానుడిని కోరుకున్నామని తెలిపారు. యాదవ సంఘం అధ్యక్షులు నాగరాజు యాదవ్, ఉపాధ్యక్షులు మధు యాదవ్, కార్యదర్శి రాము యాదవ్, ట్రెజరర్ స్వామి యాదవ్, తిరుపతయ్య యాదవ్, సత్యం యాదవ్, మౌలాలి యాదవ్, శ్రీను యాదవ్, నరసింహ యాదవ్, నాగరాజు యాదవ్, ఈశ్వర్ యాదవ్, గణేష్ యాదవ్, మధు యాదవ్, భాస్కర్ యాదవ్, బాలకృష్ణ యాదవ్, యాదవ సంఘం సభ్యులు, మహిళలు, నాయకులు, స్థానిక వాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డికి ఇండియన్ పోలీస్ మెడల్

**బాలానగర్, ఆగస్ట్ 17 (క్రైమ్ మిర్రర్) :** సైబరాబాద్ కమీషనరేట్ పరధిలోని బాలానగర్ డివిజన్ ఏసిపి పింగిలి నరేష్ రెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. జాతీయ స్థాయిలో భారతప్రభుత్వం ఇచ్చే ప్రతిష్టాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపికయ్యారు. విధుల నిర్వహణలో ఉత్తమ సేవలు అందించడం, శాంతిభద్రత పరిరక్షణలో చురుకైన పాత్ర పోషించినందుకు భారత ప్రభుత్వం ఆయనను ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపికచేసింది. అయన గోల్కొండ కోటలో శుక్రవారం జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఆయన 1991 బ్యాచ్ కి చెందినవారు. ఖమ్మం జిల్లా లోని కూనిజర్ల పోలీస్ స్టేషన్ లో ఎస్ఐగా మొదటి పోస్టింగ్ నిర్వహించారు. అనంతరం ఖమ్మం, ఉమ్మడి వరంగల్, హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమీషనరేట్ ప్రాంతాల్లో వివిధ హోదాల్లో పనిచేశారు. 2017 లో పదోన్నతిపై డీఎస్పీగా విధులు నిర్వహించారు. 1999 లో సేవ పతకం, 2013 లో ఉత్తమ సేవా పతకంతో పాటు 2020 లో మహోన్నత సేవ పతకాన్ని అందుకున్నారు. మే 2025లో ఏసీపీగా పదోన్నతిపై సైబరాబాద్ కమీషనరేట్ పరధిలోని బాలానగర్ కు వచ్చారు.



బాలానగర్ ఏసీపీగా భాధ్యతలు చేపట్టిన నాటినుంచి శాంతిభద్రత పరిరక్షణలో ప్రజలతో మమేకమై పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ అవార్డు రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డు రావడంతో తనకు మరింత స్ఫూర్తినిచ్చిందన్నారు. తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఉన్నతా అధికారుల ఆదేశాలు, సూచనలతో శాంతిభద్రతలను కాపాడేందుకు నిరంతరం పని చేస్తామన్నారు. అవార్డు రావడంపై బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్, ఏడీసీపీ సత్యనారాయణ, డివిజన్ ఇన్స్పెక్టర్లు, పోలీస్ అధికారులు, సిబ్బంది ఏసీపీకి అభినందనలు తెలిపారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధుడు పల్లె జంగారెడ్డికి నివాళి

**జంగారెడ్డి ఆశయ సాధనకు కృషి చేద్దాం - ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం.**

**సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు16(క్రైమ్ మిర్రర్) :**తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు పల్లె జంగారెడ్డి 5వ వర్ధంతిని పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని లింగవారి గూడెంలో గ్రామంలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం విచ్చేసి జంగారెడ్డి స్మారక స్తూపం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిజాం రజాకార్ల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జంగారెడ్డి చేసిన పోరాటాన్ని కొనియాడారు. భూస్వాములకు వ్యతిరేకంగా, పేదల కోసం భూమి, ఇళ్ల స్థలాల కోసం ఆయన ఎన్నో ఉద్యమాలు చేశారని పేర్కొన్నారు.ఆయన ఆశయ సాధన కోసం సీపీఐ కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్సీ సత్యం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య యాదవ్,కురిమిద్దె శ్రీనివాస్, పల్లె శేఖర్ రెడ్డి, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, సుర్వి నరసింహ, విరమల్ల యాదయ్య, మంచాల సైదులు,జంగయ్య, పొట్ట శంకరయ్య, పందుల యాదగిరి, మన్నే భీమారెడ్డి, గుండు నరసింహ, పల్లె గోపాల్ రెడ్డి, భీమనపల్లి గాలయ్య, బొమ్మ కంటి మహేష్, బత్తుల పెంటయ్య, బత్తుల సుధాకర్, పల్లె సత్తిరెడ్డి,దయాకర్ రెడ్డి,గ్రామ ప్రజలు,జంగారెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# 255 సర్వే నెంబర్ భూములను కాపాడండి

- పోలీస్ బెటాలియన్ కు మా భూములు ఇవ్వకుండా చూడాలి
- బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టాలిస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం గుంజుకుంటుంది
- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి 255 సర్వే భూ రైతుల వినతి

**సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 16, (క్రైమ్ మిర్రర్) :** గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ప్రభుత్వ భూముల పట్టాలు పంచితే కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని లాక్కుంటున్నదని సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన 255 సర్వే నెంబరు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వచ్చిన సందర్భంగా 255 సర్వే భూ బాధితులు వినతిపత్రం అందజేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో తమకు ఈ 255 సర్వే నెంబర్ భూమిలో భూపట్టాలు వచ్చాయన్నారు. గత 70 ఏళ్లుగా ఈ ప్రభుత్వ భూమిలో రైతులు సాగు చేసుకుంటూ జీవిస్తున్నారని తెలిపారు. ఈ భూములకు మీరు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సర్వే నిర్వహించి పట్టాలి ఇప్పించడానికి సిఫారసు చేశారన్నారు. ఆ సమయంలో కొందరికి పట్టాలు వచ్చాయన్నారు. సాధారణ ఎన్నికలు రావడం వల్ల మరికొందరికి పట్టాలు రాలేదని ఇంతలోనే ప్రభుత్వం మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తమ భూములను పోలీస్ బెటాలియన్ కు ఇవ్వడానికి సిఫారసు చేశాడని ఆరోపించారు. దీనితో తమ కు రావలసిన మరికొన్ని పట్టాదారు పాసుబుక్కులు అధికారులు ఇవ్వడం లేదని, మీ భూములు ప్రభుత్వం తీసుకుంటుందంటూ రైతులను భయాందోళనలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. తమకు భూపట్టాలు ఇప్పించాలని, పోలీస్ బెటాలియన్ కు తమ



భూములను కేటాయించకుండా చూడాలని రైతులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని కోరారు. దీనికి స్పందించిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పేదలకు అండగా నిలబడుతుందని, మీకోసం ఎంతవరకైనా పోరాడుదామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు నర్రి నరసింహ, నాయకులు జక్కిడి ధన్వంత రెడ్డి, తెలంగాణ బిక్షం, జక్కడి యాదిరెడ్డి, బొడ్డుపల్లి గాలయ్య, చిలువేరు ముత్యాలు, చిలువేరు కృష్ణయ్య, సోమన బోయిన చంద్రశేఖర్ యాదవ్, నరసింహ నాయక్, చిలువేరు జంగయ్య, ఎడ్ల సత్తయ్య, చిలువేరు వెంకులు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఇటీవల ప్రజాజ్యోతి విలేఖరి సిలివేరు వీరేశం తండ్రి నరసింహ మరణించడంతో అతనిని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు.

# భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పలు ప్రాంతాల్లో వరద ప్రభావిత పరిస్థితులను పరిశీలించిన మంచిర్యాల డిసిపి

**పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ న్యూస్ ఆగస్టు16:** రామగుండం పోలీస్ కమిషనర్ గారి ఆదేశాల మేరకు, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్ స్థానిక పోలీస్ అధికారులతో కలిసి వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు రాళ్లవాగు, మంచిర్యాల, లక్సెట్టిపేట్ పరిధిలోనీ గ్రామాలు గంపలపల్లి, కొమ్ముగూడెం, గోదావరి నది పరివాహక ప్రాంతాలు, చెరువులు, వాగులు, వంతెనలు మరియు ప్రధాన రహదారులను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. డీసీపీ మాట్లాడుతూ .. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నాము అన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాము అని తెలిపారు. అలాగే వివిధ గ్రామాలకు అనుసంధానంగా ఉన్న కల్వర్టు, బ్రిడ్జిలు నీటిమునిగే ప్రమాదం ఉన్నందున, వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా నదులు, వాగులు, కాలువలు, కుంటలు దాటే ప్రయత్నం



చేయకూడదు అన్నారు .వర్షాల కారణంగా ప్రజలు అనవసరంగా బయటకు వెళ్లకుండా, జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అత్యవసర సహాయం కోసం ప్రజలు 100 నంబర్‌కు కాల్ చేయవచ్చు అన్నారు. డిసిపి గారి వెంట మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, లక్షెట్టి పేట్ సిఐ రమణమూర్తి , ఎస్ఐ సురేష్

# శ్రీ సాయి పూజా స్టోర్స్ ప్రారంభం

**అన్ని రకాల పూజల, పండగల సామాగ్రి ఇక్కడ ప్రత్యేకం**




**చండూరు,క్రైమ్ మిర్రర్:** చండూరు పట్టణంలోని హెచ్ పి పెట్రోల్ బంక్ ఎదురుగా శ్రీ సాయి పూజా స్టోర్స్ ను నూతనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ సిలిగిరెడ్డి దిలీప్ రెడ్డి మాట్లాడుతూ తమ వద్ద అన్ని రకాల పూజలు, పండుగలు, మాలదారుల సామాగ్రి లభిస్తుందన్నారు. ఎల్లమ్మ పండుగలకు సంబంధించి పూర్తి సామాగ్రి అందుబాటులో ఉందన్నారు. హెూమాలు, వ్రతాలకు కావలసిన సామాగ్రి కూడా ఉందన్నారు. గణేష్ నవరాత్రుల పూజలకు సంబంధించి ఏ టు జెడ్ సామాన్ ఇక్కడ లభిస్తుంది అన్నారు. పూర్తి వివరాలకు నేరుగా సంప్రదించాలని లేదా 8886885534 కు కాల్ చేయవచ్చని తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల భారీ స్కామ్

- ఆరుగురు నిందితులు అరెస్టు
- నిందితుల వివరాలు మీడియా ముందు వెల్లడించిన జిల్లా ఎస్పీ
- నిందితుల్లో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పీఏలు
- ఆరుగురు నిందితుల నుండి రూ.9.30 లక్షలు నగదు, 6 చెక్కులు స్వాధీనం

**కోదాడ ఆగస్టు 16 (క్రైమ్ మిర్రర్):** ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల గోల్ మాల్ వ్యవహారంలో నిందితులను కోదాడ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల వివరాలను జిల్లా ఎస్పీ కార్యాలయంలో శనివారం ఎస్పీ కె.నరసింహ వెల్లడించారు. చింతలపాలెం మండలం దొండపాడుకు చెందిన చెడపంగు నరేష్ మేళ్లచెరువు మండలం వేపల మాదారం గ్రామానికి చెందిన మరల వీరబాబు, మోతె మండలం సర్వారంకు చెందిన ఉప్పుల మధు, మునగాల మండలం నారాయణ గూడెంకు చెందిన సురగాని రాంబాబు గౌడ్, వరంగల్ జిల్లా రంగసాయిపేటకు చెందిన గుంటుక సందీప్, మేళ్లచెరువు మండలం రామాపురం గ్రామానికి చెందిన రంగిశెట్టి వెంకటరావులు ఆరుగురు ఒక ముఠాగా ఏర్పడి ఈ వ్యవహారం నడిపినట్లు తెలిపారు. వీరిలో కోదాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ క్యాంప్ ఆఫీసులో సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా పనిచేసిన చెడపంగు నరేష్ తో పాటు పిఏలుగా పనిచేసిన మరల వీరబాబు, ఉప్పల మధులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పర్యవేక్షించే వారన్నారు. 2023 నవంబర్ నెలలో జనరల్ ఎలక్షన్ కోడ్ వస్తుందని వారి వెంట తిరిగే సురగాని రాంబాబుతో కలిసి వివిధ పేర్లతో ఉన్న 44 సీఎంఆర్ ఎఫ్ చెక్కులను (విలువ రూ. 15,83,500) పక్కన పెట్టారన్నారు. తదుపరి అట్టి చెక్కులను రీవాల్యుయేషన్ చేయించుకొని అదే పేర్లతో ఉన్న వేరే వ్యక్తులను చూసి వారి అకౌంట్లో డబ్బులు జమ చేయించి తీసుకోవాలని పథకం పన్నారన్నారు. శాసనమండలిలో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న గుంటుక సందీప్ వ్యక్తి ద్వారా రివల్యూషన్ చేయించి అదే పేర్లతో ఉన్న వేరే వ్యక్తుల అకౌంట్లో చెక్కులు జమ చేయించి అట్టి డబ్బులను అసలైన లబ్ధిదారులకు చెందకుండా వారు ఏర్పాటు చేసుకున్న వ్యక్తుల అకౌంట్ ల నుండి డ్రా చేసుకొని అందరూ కలిసి డబ్బులు పంచుకున్నట్లు వెల్లడించారు. ఈ వ్యవహారంలో గుంటుక సందీప్ నుండి డ్రా చేయని ఆరు చెక్కులు నేరానికి వాడిన ఐదు సెల్ ఫోన్ లు, అకౌంట్ ల నుండి డ్రా చేసిన నగదులో వారి ఖర్చులు పోను మిగిలిన రూ. 9.30 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

మోసం చేసి బ్యాంక్ ల నుండి డ్రా చేసిన 36 చెక్కుల మొత్తం నగదు రూ. 13.63 లక్షలు ఉందన్నారు. అలాగే విత్ డ్రా కానీ 8 చెక్కుల విలువ రూ. 2.20,500 ఉన్నదన్నారు. మాజీ ఎమ్మెల్యేకు తెలియకుండా స్వార్థపూరితంగా ఈ నేరానికి పాల్పడినట్లు ఎస్పీ వెల్లడించారు .ఈ కేసును త్వరితగతిన ఛేదించడానికి పర్యవేక్షణ చేసిన డిఎస్పి శ్రీధర్ రెడ్డి, చాకచక్యత ప్రదర్శించిన కోదాడ టౌన్ సిఐ శివశంకర్, ఎస్సై హనుమాన్ నాయక్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్, హరికృష్ణ, హెడ్ కానిస్టేబుల్ కరుణాకర్, శ్రీనివాసు సైదులు, ఆనంద్, మల్లేష్ , సతీష్, శివకృష్ణ, ప్రభాకర్, హెడ్ కానిస్టేబుల్ బాల్తు శ్రీనివాస్, కానిస్టేబుల్స్ ఎల్లారెడ్డి, సతీష్ నాయుడు, రాంబాబులను ఎస్పీ అభినందించి రివార్డులను అందజేశారు. కాగా మాజీ ఎమ్మెల్యే వద్ద అన్నీ తామై చేసిన ఇద్దరు పీఏలు ఈ ఘటనలో భాగస్వాములుగా ఉండగా ఇతరుల పాత్ర లేదనడం పట్ల పలువురు అనుమానాలను వ్యక్తం చేస్తున్నట్లు స్థానికుల ద్వారా తెలుస్తుంది.



# మున్నేరు వరద నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**ఎగువ నుండి వచ్చే వరదను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలి**

**ముంపుకు గురి అయ్యే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రాల ఏర్పాటు**

**అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్ లో 1077, 9063211298 టోల్ ఫ్రీ నెంబర్**

**ఖమ్మం నగరం, పెద్దతండా మున్నేరు పరివాహక ప్రాంతాలను పర్యటించి ఎగువ నుంచి ప్రవహించే వరద ప్రవాహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరదతో మున్నేరు వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. మున్నేర నది పరివాహక ప్రాంతాల ముందస్తు జాగ్రత్తల కోసం శనివారం ఖమ్మం నగరంలోని కాల్వొడ్డు, మున్నేరు ఘాట్, గణేష్ నిమజ్జన ఘాట్, మంచికంటినగర్, బొక్కలగడ్డ, ఖమ్మం రూరల్ మండలంలోని జలగంనగర్, కేబీఆర్ నగర్, గ్రీన్ కాకతీయనగర్ తదితర ప్రాంతాలలో మున్సిపల్ కమీషన్ అభిషేక్ ఆగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ పర్యటించారు. మున్నేరు బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని, నీటి క్రమమట్టం లెవల్ లను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మున్నేరు పరిసర ప్రాంతాలు బొక్కలగడ్డ, మంచికంటి నగర్ ఇంటింటికి తిరుగుతూ స్థానిక ప్రజతో కలెక్టర్ ముచ్చటిస్తూ ఎగువ జిల్లాల నుండి మున్నేరు వరద పెరుగుతున్నందున అందరూ జాగ్రత్తగా ఉండాలని, అధికారులకు సహకరించాలని, వరద ఎప్పటికప్పుడు గమనించుకోవాలని సూచించారు. మున్నేరు వరద ముంపు ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతున్న దృష్ట్యా అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు, అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు సంబంధిత విభాగాలు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎగువ ప్రాంతంలో వర్షాలు కురుస్తుండటంతో మున్నేరుకి వరద ముప్పు పెరుగుతుందని, ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 15 అడుగుల మేర ప్రవహిస్తోందని మరో రెండు అడుగులు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని తెలిపారు. అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉన్నామని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ప్రజలు అనవసరంగా ముంపు ప్రాంతాల్లో తిరగవద్దని కోరారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్, పోలీస్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలని. పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలన్నారు. వరద పెరిగే అవకాశం ఉన్నందున మున్నేరు నది, బ్రిడ్జిల పైకి ప్రజలు అనవసరంగా రావద్దని సూచించారు. వరద ఉన్న నేపథ్యంలో నీటి వనరులు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉధృతంగా ప్రవహించే వాగులు చెరువుల సమీపంలోని రోడ్లు, వంతెనలపై రాకపోకలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని, దీనికి సంబంధించి తహసీల్దార్లు, ఎంపిడిఓలు, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎట్టి పరిస్థితులను సైతం తట్టుకునేలా అధికారులు సిద్ధం కావాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, మున్సిపల్, పోలీస్, ఇరిగేషన్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు





## అరెస్టు చేయడం అప్రజాస్వామికం..


**బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సార జగన్..**

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** మంత్రులు పర్యటనను దృష్టిలో ఉంచుకొని బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని జిల్లా జిల్లా కార్యదర్శి సార జగన్ అన్నారు. వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం చించల్ పేట గ్రామంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్నరన్న సమాచారంతో మంత్రులకు మండలంలోని పలు సమస్యలపై బిజెపి నాయకులు వినతి పత్రం ఇవ్వాలని వెళ్తుండగా వారిని పోలీసులు ఇంటి వద్ద ముందస్తు అరెస్ట్ చేసి నవాబుపేట్ పోలీస్ స్టేషన్ తరలించగా,పూలపల్లి గేట్ సమీపంలో మరికొందరు మంత్రులను అడ్డుకునే ప్రయత్నం చేయగా వారిని అరెస్టు చేసి వికారాబాద్ పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సారా జగన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని చెప్పారు. నవాబ్ పేట్ మండలంలో ప్రజా సమస్యల పై బీజేపీ నిరంతరం పోరాడుతుందని చెప్పారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో జిల్లా నాయకులు శ్రీకాంత్ రెడ్డి,జిల్లా ఎస్సి మోర్చ అధ్యక్షులు గాలయ్య,మండల ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రావు,ప్రభాకర్ రెడ్డి,బీజేవైఎం అధ్యక్షులు శ్రీహరి ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి,కార్యదర్శి మహేందర్, సీనియర్ నాయకులు నరసింహ చారి,మల్లేశం,శేఖర్ తదితరులు ఉన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు గుర్తింపు కార్డులు పంపిణీ

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండలంలోని వివిధ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేసిన గ్రామపంచాయతీ యూనియన్ రాష్ట్ర నాయకురాలు పుట్ట యాదమ్మ జిల్లా అధ్యక్షులు బందెల బిక్షపతి పంపిణీ చేసి మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని వారికి ఉద్యోగ భద్రత లేక 24 గంటలు వెట్టిచాకిరి చేస్తూ చాలిచాలనీ వేతనాలతో పనిచేస్తున్నారని రాత్రింబవులు తిరిగే వాటర్ మ్యాన్లకు సిబ్బందికి గుర్తింపు కార్డులు ఉన్నట్లయితే వారికి గుర్తింపు ఉంటదని యూనియన్ తరపున ప్రతి ఒక్క కార్మికునికి జైనింగ్ డేట్ నుండి పనిచేస్తున్న కార్మికునికి వారివారి హోదాలు కార్డు పై నమోదు చేయబడతాయని అన్నారు రేపు జరిగే రాష్ట్ర మహాసభలకు ప్రతి గ్రామం నుండి కార్మికులు హాజరై తమ హక్కులను సాధించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఇటుకల పరశురాములు సూదగాని రామచంద్రు ఆవుల సురేందర్ సిరిపురం యాదయ్య మల్లేష్ పి ఇందిరా తదితరులు పాల్గొన్నారు





## వాజ్ పేయి వర్ధంతి సందర్భంగా నివాళి.

**కోదాడ : ఆగస్టు 16 ( క్రైమ్ మిర్రర్ ):** భారతరత్న అవార్డు గ్రహీత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయి వర్ధంతి సందర్భంగా బిజెపి నాయకులు మల్లెబోయిన అంజి యాదవ్ నివాసం నందు ఏర్పాటు చేసినటువంటి వర్ధంతి వేడుకలను బిజెపి నాయకులు వాచ్ పేయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ. అటల్ బిహారీ వాజ్ పేయి భారతదేశ మాజీ ప్రధానమంత్రిగా రాజకీయ నాయకుడిగా కవిగా రచయితగా వక్తగా దేశ చరిత్రలో తనదైన ముద్ర వేసుకున్న అసాధారణ వ్యక్తి. ఆయన భారతీయ జనతా పార్టీ బిజెపి స్థాపక సభ్యుల్లో ఒకరు. రాజనీతిజ్ఞుడిగానే కాకుండా రాజకీయాల్లోనూ అజాత శత్రువని గుర్తింపు దక్కించుకున్న అతికొద్ది మందిలో ఆయన ఒకరు. దాదాపు ఆరేళ్లపాటు ప్రధానిగా భారతదేశాన్ని పరిపాలించారని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ రావు, రాష్ట్ర నాయకురాలు నూనె సులోచన, రాష్ట్ర నాయకులు బోలిశెట్టి కృష్ణయ్య, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని శనివారం మండలంలోని పలు గ్రామాలలో చిన్నారులు రాధకృష్ణుని వేషాధరణతో అలరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను గోపిక,కృష్ణులుగా అలంకరించి స్థానిక దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని అంత్యంత వేడుకగా నిర్వహించగా ఈ కార్యక్రమంలో చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ ఉట్టి కొట్టెందుకు పోటీ పడ్డారు. మండలంలోని కమలాపురంలోని రామాలయం,సాయి బాబా దేవాలయంలో చిన్నారులు వివిధ వేషాధారణలతో చూపరులను ఆకర్షించాయి. ఈ సందర్భంగా మహాలక్ష్మి అవతారంలో సాయి ఆకాంక్ష అనే చిన్నారి వేశధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.





## గిరిధారి అవిష్నులో రక్తదాన శిబిరం

గండిపేట్(క్రైం మిర్రర్):బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గిరిధారి అవిష్నులో శనివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. నిర్వాహకులు జయసింహ, నికితల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యాదయ్య పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. తలసేమియాతో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ కాలనీస్ ఫెడరేషన్ బీజేఎంపీ సభ్యులు వినయ్‌రెడ్డి, నరేందర్‌బాబు, హరీష్‌గౌడ్, నర్సింహ్మారెడ్డి, అశోక్, రమీజ్, నందూరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండండి

మిర్యాలగూడ, ఆగస్టు 16(క్రైమ్ మిర్రర్): సైబర్ నేరస్థుల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా, జాగ్రత్తగా ఉండాలని మిర్యాలగూడ టూ టౌన్ ఏఎస్ఐ మట్టయ్య పిలుపునిచ్చారు. శనివారం మిర్యాలగూడ ఎన్ఎస్పి క్యాంపు రాజీవ్ స్టేడియం వద్ద నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..ఫోన్లకు వచ్చే అనుమానాస్పద, అనవసర మెసేజ్లను పట్టించుకోవద్దని, సులువుగా డబ్బులు సంపాదించవచ్చని, తక్కువ కాలంలో ఎక్కువ రాబడి ఇస్తామని చెప్పే మోసగాళ్ల వలలో పడొద్దని సూచించారు. విద్యార్థులు పెడదోవ పట్టకుండా తల్లిదండ్రులు పర్యవేక్షణ పెంచాలని కోరారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బిక్కునాయక్, కానిస్టేబుళ్లు సైదులు, రామయ్య, రాంజీ నాయక్, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, నర్సయ్య, రామావతారం, మంగ్తనాయక్, దాసరాజు జయరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# మొరంచపల్లి వాగు ఉధృతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

- గతం పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు
- వాతావరణ శాఖ సూచన మేరకు జిల్లాకు ఆదివారం వరకు రెడ్ అలెర్ట్
- వాగు ఉధృతి దృష్ట్యా ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచన



క్రైమ్ మిర్రర్, మహదేవ్ పూర్ ప్రతినిధి: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం మొరంచపల్లి వాగు ఉధృతిని ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాగు ఉధృతి దృష్ట్యా ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు తలెత్తినపుడు తక్షణమే స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. ఎగువ భాగం నుండి ఎంత వరద వచ్చే అవకాశం ఉందన్న వివరాలు ఈఈ ప్రసాదు ను అడిగి తెలుసుకున్నారు. జాగ్రత్తగా ఉండాలని వరద పరిస్థితిని ముందుగా అంచనా వేసి ప్రజలను ముందస్తు అప్రమత్తం చేయాలని సూచించారు. వాతావరణ శాఖ సూచన మేరకు జిల్లాకు ఆదివారం వరకు రెడ్ అలెర్ట్ జారీ చేసిన నేపథ్యంలో యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సిబ్బంది కార్యస్థానాల్లో అందుబాటులో ఉండి రక్షణ చర్యలు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. భారీ వర్షాలు దృష్ట్యా ప్రజల, పశువుల ప్రాణరక్షణలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముంపు ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర సేవలకు ప్రజలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 24 గంటలు పనిచేసే విధంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబర్ కు కాల్ చేయాలని సూచించారు. ం90306 32608 ద్వారా వచ్చిన ఫిర్యాదులకు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పశువులను మేతకు బయటికి పంపకుండా ఇంటి పట్టునే ఎత్తైన ప్రదేశంలో ఉంచాలని తెలిపారు. రహదారులపై నీళ్లు చేరిన ప్రాంతాల్లో ప్రజలు ప్రయాణాలు చేయకుండా పటిష్ట నియంత్రణ చేయాలని తెలిపారు. కొంతమంది అత్యుత్సాహంతో ఎవరైనా దాటే ప్రయత్నం చేసే అవకాశం ఉన్నందున రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్ సిబ్బంది పటిష్ట పర్యవేక్షణలో బారికేడ్లు ఏర్పాటు చేసి రవాణా నియంత్రణకు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ ప్రసాద్, డిఈ వరుణ్, ఏఈ షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఖజానా దోచుకుంది.. బీహార్ ముఠా



శేరిలింగంపల్లి, ఆగస్టు 16: ఖజానా జువెల్లర్స్ దోపిడీ కేసును పోలీసులు ఛేదించారు. ఎట్టకేలకు ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. ఈ కేసులో కీలక పాత్ర పోషించిన మరో ఐదుగురి కోసం వేట కొనసాగిస్తున్నారు. పట్టుబడిన నిందితుల వద్ద నుంచి 900 గ్రాముల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు శనివారం గచ్చిబౌలిలోని మాదాపూర్ డీసీపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో డీసీపీ డాక్టర్ వినీత్ వివరాలు వెల్లడించారు. ఈనెల 12న ఉదయం వేళ కొందరు గుర్తు తెలియని దుండగులు ముఖాలకు ముసుగులు ధరించి, తుపాకులతో చందానగర్ ఠాణా పరిధిలోని ఖజానా జ్యువెల్లర్స్ దుకాణంలోకి చొరబడ్డారు. డిప్యూటీ మేనేజర్‌పై కాల్పులు జరిపి, ఆభరణాలను దోచుకున్నారు. నగరంలో తీవ్ర కలకలం సృష్టించిన ఈ ఘటనపై ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు.. అక్కడున్న సీసీ ఫుటేజీలను పరిశీలించారు. వాటి ఆధారంగా దోపిడీకి పాల్పడింది ఏడుగురు ముఠా సభ్యులని తేల్చారు. క్లూస్ టీం సేకరించిన ఆధారాలతో వారంతా పాత నేరస్తులుగా తేల్చారు. అంతే కాకుండా నగరానికి చెందిన వ్యక్తి దుండగులకు ఆశ్రయమిచ్చి సహకరించినట్లు గుర్తించారు. సీసీ ఫుటేజీలు ఘటనా స్థలంలో లభించిన ఆధారాలతో నిందితులందరూ బీహార్‌కు చెందిన వారుగా నిర్ధారణకు వచ్చారు. ఈ క్రమంలో నిందితులను పట్టుకునేందుకు లా అండ్ ఆర్డర్, ఎస్వోటీ, సీసీఎస్ బృందాలు రంగంలోకి దిగి గాలింపు చర్యలు చేపట్టాయి. ఇందులో భాగంగానే ఒక బృందం పుణెకు వెళ్లి అక్కడ తలదాచుకున్న నిందితుడు ఆశీష్‌కుమార్‌ను తొలుత అదుపులోకి తీసుకుని విచారించారు. అతడు ఇచ్చిన సమాచారం మేరకు దీపక్‌కుమార్‌ను నగరంలో అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు నిందితులిద్దరిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 900 గ్రాములు వెండి ఆభరణాల చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ తెలిపారు. బీహార్ రాష్ట్రం, శరణ్ జిల్లాకు చెందిన ఆశీష్‌కుమార్ రెండేండ్ల కిందట బతుకుదెరువు కోసం నగరానికి వలసవచ్చి రోజు వారీ కూలీ పని చేసుకుంటూ కూకట్‌పల్లి జగద్గిరిగుట్ట ప్రాంతంలో నివసిస్తున్నాడు. అదే ప్రాంతానికి చెందిన స్నేహితుడు దీపక్‌కుమార్ నానక్‌రాంగూడలో కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే వచ్చే జీతం సరిపోకపోవడంతో ఎలాగైనా దోపిడీ, దొంగతనాలు చేయాలని వీరిద్దరూ నిర్ణయించుకున్నారు. పథకం ప్రకారం స్వరాష్ట్రానికి చెందిన మరో ఐదుగురిని నగరానికి పిలిపించారు. బీహార్ నుంచి వచ్చిన ముఠాకు ఆశీష్‌కుమార్ 20 రోజుల పాటు జగద్గిరిగుట్టలోని తన నివాసంలో ఆశ్రయం కల్పించాడు. అంతే కాకుండా రెక్కీ నిర్వహించి, చోరీ చేసేందుకు జగద్గిరిగుట్టలోని ఏ1 మోటర్స్‌లో రెండు ద్విచక్రవాహనాలు సెంకడ్ సెల్స్‌లో అశీష్, దీపక్ కొని సిద్ధం చేశారు. ముందస్తు పథకం ప్రకారం ద్విచక్ర వాహనాలపై చందానగర్, పరిసర ప్రాంతాల్లో ఉన్న జ్యువెల్లరీ షాప్‌లను పరిశీలించారు. ఈ క్రమంలో చందానగర్‌లోని ఖజానా జ్యువెల్లర్స్ దోపిడీకి 12 రోజుల పాటు రెక్కీ నిర్వహించారు. ఈ దుకాణంలో ఉన్న భద్రతా లోపాలు, దోపిడీ చేసి పారిపోయేందుకు అనుకూలంగా ఉన్న పరిస్థితులను బేరీజు వేసుకుని ఖజానా జ్యువెల్లర్స్ దోపిడీకి స్కెచ్ వేశారు. ఇందులో భాగంగానే ఈనెల 12న ఉదయం సమయంలో ఆరుగురు నిందితులు రెండు ద్విచక్రవాహనాలపై జ్యువెల్లరీ షాపు వద్దకు చేరుకున్నారు. అనంతరం తమ వెంట తెచ్చుకున్న తుపాకులతో ఖజానా దుకాణంలోకి చొరబడి అక్కడున్న డిప్యూటీ మేనేజర్‌పై కాల్పులు జరపడంతో పాటు నగలను దోచుకున్నారు. తరువాత ఈ ముఠా ద్విచక్రవాహనాలపై అక్కడి నుంచి కొంత దూరం ప్రయాణించి, వాటిని మధ్యలోనే వదిలేసింది. ఆ తరువాత ఈ ముఠా రెండుగా విడిపోయింది. వారిలో ఆశీష్ రైలు మార్గంలో మహారాష్ట్రకు చేరుకోగా, దీపక్ మిగిలిన ముఠా సభ్యులు బీహార్‌కు పారిపోయారు. ఇదిలా ఉండగా దోపిడీ ముఠాలు వలసకూలీలుగా నగరంలోకి ప్రవేశించడం వల్ల వారి నేరచరిత్ర గుర్తించడం కష్టమవుతున్నదని, లేబర్ కాంట్రాక్టు ఏజెన్సీలు ఆ విషయంపై దృష్టిసారించేలా భవిష్యత్‌లో చర్యలు తీసుకుంటామని డీసీపీ తెలిపారు. సైబరాబాద్ పరిధిలో బీహార్ గ్యాంగ్ దోపిడీకి పాల్పడడం ఇదే మొదటిసారని చెప్పారు.